## ఉమ్మడి ఖమ్మం ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

ఎంపీ వద్దిరాజు

అజయ్‌కుమార్

తాతా మధు

నామా నాగేశ్వరరావు

ఖమ్మం, మార్చి 29 : ఉగాది పర్వదినం సందర్భంగా తెలుగువారందరికీ బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, ఖమ్మం మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ శనివారం వేర్వేరు ప్రకటనల్లో శుభాకాంక్షలు తెలిపారు. శ్రీక్రోధి నామ సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ శ్రీవిశ్వావసు నామ తెలుగు సంవత్సరానికి స్వాగతం పలికారు. కొత్త సంవత్సరంలో అందరికీ మరిన్ని శుభాలు కలగాలని కోరుకున్నారు. కుటుంబంలో సుఖసంతోషాలు నెలకొని, ప్రతిఒక్కరికీ ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. ఉగాది పచ్చడి మాదిరిగా జీవితం కూడా చేదు, తీపి, కారం, వగరు, పులుపు, ఉప్పు రుచులతో కూడి ఉంటుందని, సమస్యలను సమర్థంగా ఎదుర్కొంటూ విజయపథంలో ముందుకుసాగాలని పేర్కొన్నారు.

## రాములోరి కల్యాణం, పట్టాభిషేకానికి సీఎం రాక

### ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్

భద్రాచలం, మార్చి 29: వచ్చే నెల 6వ తేదీన జరిగే సీతారామచంద్రస్వామి కల్యాణం, పట్టాభిషేకానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వచ్చే అవకాశం ఉన్నందున తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. శనివారం భద్రాచలంలో సీతారామచంద్రస్వామి కల్యాణం జరిగే మిథిలా స్టేడియంలో సీఎంతో పాటు వీవీఐపీలు, వీఐఈలు కూర్చొని కల్యాణం తిలకించడానికి జరిగే ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. కల్యాణం తిలకించడానికి 250 మంది వీవీఐపీలు, 500 మంది వీఐపీలు, సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్లు, హైకోర్టు, సుప్రీంకోర్టు జడ్జీలతో వచ్చే అవకాశం ఉన్నందున వారి హోదాలకు తగ్గట్టు కూర్చోవడానికి సీట్లు అమర్చాలని అన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేస్తున్నామని సిబ్బంది చెప్పారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేరాలని, కల్యాణం కాగానే భక్తులు స్వామివారి తలంబ్రాల కోసం భక్తులు ఎవరూ ఎగబడవద్దని, అందరికీ తలంబ్రాలు, ప్రసాదాలు దొరికే విధంగా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. కార్యక్రమంలో ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఆర్డీవో దామోదర్‌రావు, దేవస్థానం ఈవో రవీందర్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ బ్రహ్మయ్య, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్, ఏఈ రవి, తహసీల్దార్ శ్రీనివాస్, ఏవో గన్యా, గ్రామ పంచాయతీ ఈవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

# విద్యుత్ సేవల కోసం.. ఎన్‌పీడీసీఎల్ యాప్

- వినియోగదారులకు అందుబాటులోకి..
- సమస్యలపై ఫిర్యాదుకు వెసులుబాటు
- తక్షణం బిల్లుల చెల్లింపునకూ అవకాశం
- సెల్ఫ్ రీడింగ్, కొత్త సర్వీసుల సౌలభ్యం
- ఒకే యాప్‌లో 20కు పైగా 'విద్యుత్' సేవలు

*విద్యుత్ వినియోగదారులకు అందించే సేవలను తెలంగాణ ఉత్తర మండల విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎన్‌పీడీసీఎల్) సరళీకృతం చేసింది. విద్యుత్ వినియోగం, బిల్లుల చెల్లింపులు, కొత్త సర్వీసులు, సర్వీసు కేటగిరీ మార్పులు, ఇతర ఫిర్యాదులు తదితర సేవల కోసం 'టీజీఎన్‌పీడీసీఎల్' యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. విద్యుత్ సరఫరాలో హెచ్చుతగ్గులు, అంతరాయం, బిల్లుల చెల్లింపులో సందేహాల నివృత్తి వంటి వాటికోసం ఇకపై కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు.* -అశ్వారావుపేట, మార్చి 29

సెల్‌ఫోన్‌లో యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుంటే వినియోగదారుడి చేతిలోనే సేవలు ఇమిడిపోతాయి. ఇప్పటి వరకు ఏ సమస్య వచ్చినా కార్యాలయానికి పరుగులు తీయాల్సి వచ్చేది. కానీ ఇకపై ఈ యాప్ ద్వారా 20కు పైగా సేవలు పొందవచ్చు.

విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం టీజీఎన్‌పీడీసీఎల్ ప్రత్యేకంగా రూపొందించిన ఈ యాప్‌కు ఇప్పటికే ప్రాచుర్యం ఉంది. చాలామంది డౌన్‌లోడ్ చేసుకొని సేవలను వినియోగించుకుంటున్నారు కూడా. దీని ద్వారా సమస్యలపై ఫిర్యాదు చేసే వెసులుబాటు ఉంది. ముఖ్యంగా బిల్లులు చెల్లింపునకు మరింత సులువైన మార్గం లభించినట్లయింది. ఈ యాప్ ద్వారా అందుబాటులో ఉన్న పలు సేవల వివరాలు ఇలా ఉన్నాయి.

**సమస్యలపై ఫిర్యాదు..**

విద్యుత్ సరఫరాపైగానీ లేదంటే ఇతర సమస్యలపైగానీ వినియోగదారులు ఈ యాప్ ద్వారా అధికారులకు ఫిర్యాదు చేయొచ్చు. సమస్యకు సంబంధించిన ఫొటోను వినియోగదారులు తమ సెల్‌ఫోన్లలో ఫొటో తీసి ఈ యాప్ ద్వారా అప్‌లోడ్ చేసి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసే అవకాశం ఉంది. దీంతో ఆ ఫిర్యాదు నేరుగా అధికారికి చేరుతుంది. వెంటనే ఆ అధికారి కూడా జీపీఎస్ ద్వారా ఘటనా ప్రదేశానికి చేరుకుని సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటారు.

**ఫిర్యాదు సమాచారం..**

విద్యుత్‌కు సంబంధించిన ప్రతి సమస్యపైనా ఫిర్యాదు చేయవచ్చు. ఆ తరువాత ఆ ఫిర్యాదు ఏ స్థాయిలో ఉందో? ఎక్కడ పెండింగ్‌లో ఉందో? తెలుసుకునే వెసులుబాటు కూడా ఈ యాప్‌లో ఉంది. సమస్య పరిష్కారం కాకపోయినా, అధికారుల చర్యలు సంతృప్తికరంగా లేకపోయినా తిరిగి ఉన్నతాధికారులకు అప్పీల్ చేసుకునే సౌకర్యం కూడా ఉంది.



టీజీఎస్‌పీడీసీఎల్ యాప్

**బిల్లుల చెల్లింపు..**

నెల వారీ విద్యుత్ బిల్లులను చెల్లించేందుకు బిల్లుల వసూలు కేంద్రం వద్దకు వెళ్లి క్యూలో నిల్చుని ఇబ్బంది పడాల్సిన అవసరం కూడా లేదు. ఇప్పుడు యాప్‌లోనే విద్యుత్ బిల్లును చెల్లించుకోవచ్చు. ప్రతి నెలా ఎంత బిల్లు చెల్లిస్తున్నామో కూడా తెలుసుకోవచ్చు. యూపీఐ యాప్‌లు, డెబిట్/క్రెడిట్ కార్డులు, నెట్ బ్యాంకింగ్ తదితర మార్గాల ద్వారా బిల్లులు చెల్లిస్తే తక్షణమే అవి బిల్లింగ్ చరిత్రలోనూ, చెల్లింపుల్లోనూ ప్రతిబింబిస్తాయి.

**కొత్త సర్వీసు కోసం..**

కొత్త విద్యుత్ మీటరు కోసం దరఖాస్తు చేసుకుంటే అది మంజూరైందా? లేదా? అనే సమాచారం కూడా ఈ యాప్‌లో తెలుసుకోవచ్చు. దరఖాస్తు నంబర్‌ను నమోదు చేస్తే దాని స్థితి ఏంటో తెలుస్తోంది. కొత్త కనెక్షన్ ఎలా తీసుకోవాలో కూడా తెలుసుకోవచ్చు.

**సర్వీస్ మార్పు కోసం..**

మీటరు పేరు, సర్వీసు కేటగిరీ మార్చుకునేందుకు, సామర్థ్యం పెంచుకునేందుకు ఈ యాప్‌లో సౌలభ్యం ఉంది. ఆయా పనుల కోసం వాటి నిబంధనలకు అనుగుణంగా దరఖాస్తు చేసుకుంటే సరిపోతుంది.

**అధికారుల వివరాలు..**

ఏదైనా సమస్య ఎదురైనప్పుడు, వాటి గురించి తెలియజేయాలనుకున్నప్పుడు అధికారులను సంప్రదించాల్సిన అవసరం ఉంటుంది. అందుకోసం ఆయా విభాగాలు, హోదాల అధికారుల సెల్‌ఫోన్ నంబర్లు కూడా ఈ యాప్‌లో అందుబాటులో ఉన్నాయి. ఆయా నంబర్ల ద్వారా సంబంధిత అధికారులను సంప్రదించవచ్చు.

**సెల్ఫ్ రీడింగ్‌కు చాన్స్..**

వినియోగదారులు తాము వినియోగించిన విద్యుత్‌ను తమ విద్యుత్ మీటరులో సొంతంగా లెక్కించుకునే వెసులుబాటు ఈ యాప్‌లో ఉంది. స్పాట్ బిల్లింగ్ కార్మికుడు సరైన సమయంలో రాకుంటే సెల్ఫ్ రీడింగ్ ద్వారా సొంతంగా బిల్లింగ్ తీసుకునే అవకాశాన్ని కూడా సంస్థ కల్పించింది.

**విద్యుత్ పొదుపుపై సూచనలు..**

విద్యుత్ ఉపకరణాల వినియోగం, విద్యుత్ పొదుపు వంటి అంశాల్లో ఆచరించాల్సిన విషయాలు, సూచనలు కూడా ఈ యాప్‌లో అందుబాటులో ఉన్నాయి. విద్యుత్ ప్రమాదాల భారినపడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఉంటాయి. ఏవైనా సందేహాలుంటే నివృత్తి చేసుకోవడానికి 18004250028 లేదా 180042501912 అనే టోల్ ఫ్రీ నంబర్లను సంప్రదించవచ్చు.

### సేవలను సరళీకృతం చేసేందుకే యాప్..

విద్యుత్ వినియోగదారులకు అందిస్తున్న సేవలను సరళీకృతం చేసేందుకు టీజీఎన్‌పీడీసీఎల్ యాప్‌ను సంస్థ అందుబాటులోకి తీసుకొచ్చింది. యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని.. ఉన్న చోట నుంచే సేవలను పొందవచ్చు. యాప్ వినియోగంపై విస్తృత ప్రచారం చేపడుతున్నాం. అనవసరమైన శ్రమ లేకుండా సమయాన్ని ఆదా చేసుకోవడానికి వినియోగదారులకు ఈ యాప్ ఎంతగానో ఉపయోగపడుతుంది.

–వెంకటరత్నం, డిస్కం ఏడీఈ, అశ్వారావుపేట

## పోలీస్ అధికారులకు సన్మానం

ఉద్యోగ విరమణ పొందిన పోలీసు అధికారులను సన్మానిస్తున్న సీపీ సునీల్‌దత్

మామిళ్లగూడెం, మార్చి 29 : పోలీస్‌శాఖలో వివిధ హోదాలో పనిచేసి ఉద్యోగ విరమణ పొందుతున్న పోలీస్ అధికారులను పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ ఘనంగా సన్మానించారు. శనివారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో కమిషనర్ మాట్లాడుతూ అధికారులకు వారి కుటుంబ సభ్యులు అందించిన సహకారం మరువలేనిదన్నారు. ఉద్యోగ విరమణ పొందుతున్న వారిలో ఎస్ఐలు ఎండీ యాకూబ్, ఎన్.రాము, జి.కృష్ణారావు, ఏఎస్ఐలు ఎస్.నాగేశ్వరరావు, యు.నాగేశ్వరరావు, హెడ్ కానిస్టేబుల్స్ ఎస్‌కే ఖాజామియా, ఆర్.రామారావు, ఆర్.కృష్ణయ్య, బి.వెంకటేశ్వర్లు ఉన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు నరేష్‌కుమార్, ప్రసాదరావు, ఏఆర్ ఏసీపీ నర్సయ్య, ఆర్ఐ కామరాజు పాల్గొన్నారు.

# కంకర వేశారు... బీటీ మరిచారు

- అధ్వానంగా రహదారులు.. పత్తాలేని కాంట్రాక్టర్లు
- పట్టించుకోని ప్రభుత్వాధికారులు
- తీవ్ర అవస్థలు పడుతున్న ప్రజలు

కరకగూడెం : రేగుళ్ల క్రాస్‌రోడ్డు నుంచి తుమ్మలగూడెం గ్రామాల మధ్య కంకర వేసి వదిలేసిన రోడ్డు

చర్ల మండలంలో నిర్మాణంలో ఉన్న కందిపాడురోడ్డు

కరకగూడెం/చర్ల, మార్చి 29 : రాష్ట్రంలో పాలకులు మారారు పరిస్థితులు మారాయి. గత ప్రభుత్వం చేపట్టిన అనేక అభివృద్ధి పథకాలు, పనులు కొన్ని అర్ధాంతరంగా నిలిచిపోయాయి.. మరికొన్ని నత్తనడకన జరుగుతున్నాయి. ఏజెన్సీ ప్రాంతాల్లో అభివృద్ధి పనులపై అధికారుల పర్యవేక్షణ పూర్తిగా కరువైంది. ఫిర్యాదులు వస్తేనో ఉన్నతాధికారుల నుంచి వత్తిడి వస్తేకాని పనులు ముందుకు జరగని దుస్థితి ఏర్పడిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. కరకగూడెం మండల కేంద్రం రేగుళ్ల క్రాస్ వద్ద నుంచి తుమ్మలగూడెం గ్రామాన్ని కలుపుతూ అలాగే కల్వలనాగారం నుంచి కన్నాయిగూడెం గ్రామాన్ని కలుపుతూ బీటీ రోడ్డు నిర్మాణానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.35 లక్షలు నిధులు మంజూరు చేసింది. అప్పటి ఎమ్మెల్యే రేగా కాంతారావు రహదారి నిర్మాణానికి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. కంకర పోసి ఏడాదిపైగా కావస్తున్నా బీటీ వేయకుండా అలాగే వదిలేయడంతో ఆయా గ్రామాలకు వెళ్లే వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ద్విచక్ర వాహనదారులు కిందపడి ప్రమాదాలకు గురవుతున్నారు. పెద్దపెద్ద గుంతలు పడి రహదారి ప్రమాదాలకు నెలవుగా మారింది. ఆయా గ్రామాల ప్రజలు కాంట్రాక్టర్‌ను అడిగితే బిల్లులు రావడంలేదని సమాధానం చెబుతున్నట్లు తెలిపారు. రహదారిపై ప్రమాదకరంగా కంకర తేలిఉండటంతో రాత్రి వేళల్లో ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

చర్ల మండలంలోని లెనిన్‌కాలనీ నుంచి వలస ఆదివాసీ గ్రామం కందిపాడు వరకు 2.30 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం నత్తనడకన జరుగుతున్నది. 2023 జనవరిలో గ్రామీణాభివృద్ధిశాఖ నిధులతో చేపట్టిన పనులు నత్తనడకన సాగుతున్నాయి. 2023 మే నెలలో పూర్తిచేయాల్సి ఉండగా రెండేండ్లు కావొస్తున్నా అతీగతీ లేదు. కందిపాడు సమీపంలోని కొండవాగుపై కల్వర్టు నిర్మాణం చేపట్టాల్సి ఉంది. మరో రెండునెలలు గడిస్తే వర్షాలు మొదలవుతాయి. కొండవాగులు పొంగి ఆదివాసీ గ్రామాల ప్రజలు బయటకు రావాలంటే అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుంది.

### కాంట్రాక్టర్ పత్తాలేడు..

రేగుళ్ల క్రాస్‌రోడ్డు వద్ద నుంచి తుమ్మలగూడెం రహదారికి బీటీ రోడ్డు మంజూరై ఏడాదిన్నర కావొస్తున్నది. అప్పటి ప్రభుత్వం నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించింది. అయితే కంకర పోసి కాంట్రాక్టర్ పత్తాలేకుండా పోయిండు. ఈ రహదారిపై వెళ్లాలంటే నరకం కనపడుతున్నది. ఆటోలు, ద్విచక్ర వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి. అధికారులు బీటీ వేసి రహదారిని ఏర్పాటు చేయాలి.

– నాయినయ్య, తుమ్మలగూడెం, కరకగూడెం

### ప్రయాణం భయంగా ఉంది

ఈ రహదారిపై ప్రయాణం చేయాలంటే భయంగా ఉంది. కంకర తేలి ప్రమాదకరంగా మారడంతో ద్విచక్రవాహనాలు అదుపుతప్పి పడిపోతున్నాయి. టైర్లు తరుచూ పంక్చరై ఇబ్బందులు పడుతున్నాం. కాంట్రాక్టర్ రోడ్డును వెంటనే పూర్తి చేయాలి. అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదు.

– గణేష్, కన్నాయిగూడెం, కరకగూడెం

కళ్యాణమస్తు
..మీ జీవిత భాగస్వామి ఎంపికలో ఆత్మీయ బంధువు

శ్రీ సౌభాగ్య మ్యారేజ్ బ్యూరో

రెడ్డి వధూవరులకు ప్రత్యేకంగా చూడబడును మరియు అన్ని కులముల పెండ్లి సంబంధములకు సంప్రదించండి:
16 Year's Experience
Dr. Smt. Konala Bhagyalakshmi Reddy, Astrologer,
Ex:Telangana Marriage Bureau Association.
H.O: షాప్ నెం.48, HMDA కాంప్లెక్స్, తార్నాక, హైదరాబాద్
B.O: Opposite Sai Baba Temple, Dilsukhnagar,
Whatsapp: 9866044439

వధువు కావలెను

★రెడ్డి:27 Yrs, 5'9", B.Tech, MS USA, SWE, USA, 180K P/A, 60 Cr. ప్రాపర్టీ గల వరుడికి తగిన వధువు కావలెను. 9030315599

★రెడ్డి:28 Yrs, 6 Ft, MBA, Data Scientist, Hyd, 18 Lakhs P/A, Well Settled గల వరుడికి తగిన వధువు కావలెను. 9246960888

★క్షత్రియ రాజులు:28 Yrs, 5'10", B.Tech., SWE, Hyd, 20 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9701960229

★కాపు:26 Yrs, 5'10", B.Tech, SWE Hyderabad, 28 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9010051444

★గౌడ్స్:27 Yrs, 5'11", B.Tech., MS, UK, SWE, UK, Well Settled వరుడికి (UK, India) any Degree వధువు కావలెను. 9248064777

★SC హిందూ మాల:28 Yrs, 5'10", B.Tech., SWE, Hyd, 18 Lakhs P/A, Well Settled వరుడికి తగిన వధువు కావలెను. 7207930999

★SC హిందూ మాదిగ: 27 Yrs, 5'8', B.Tech., Central Govt., Emp., 12 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9030315599

★SC హిందూ మాదిగ: 28 Yrs, 5'11', B.Tech., Business, Hyd, 35 Lakhs P/A, Well Settled గల వరుడికి తగిన వధువు కావలెను. 7207930999

★CASTE NO BAR: 28 Yrs, 5'8" B.Tech., Business, 60 Lakhs P/A, 50 Cr. ప్రాపర్టీ గల వరునికి తగిన వధువు కావలెను. 9248064777

★CASTE NO BAR-2nd MATCH: 38 Yrs, 5'10", B.Tech., Govt. Emp, Hyd, 80,000/- P/M గల వరునికి తగిన వధువు కావలెను. 9030315599

వరుడు కావలెను

★రెడ్డి:24 Yrs, 5'5", B.Tech, MS, USA, SWE, USA, 140 P/A, Well Settled వధువుకి తగిన వరుడు కావలెను. 9030315599

★రెడ్డి:23 Yrs, 5'5", MBBS, MD, Gynocology, Hyd, 15 Cr. ప్రాపర్టీ గల వధువుకి తగిన వరుడు కావలెను. 9246960888

★కాపు: 25 Yrs, 5'4", B.Tech, SWE, Bangalore, 13 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 9701960229

★పద్మశాలి:26 Yrs, 5'6", M.Tech., SWE, Hyd, 60,000/- P/M గల వధువుకు తగిన వరుడు కావలెను. 9010051444

★గౌడ్స్:25 Yrs, 5'5", B.Tech., SWE, Hyd, 15 Lakhs P/A, 5 Cr. ప్రాపర్టీ గల వధువుకు వరుడు కావలెను. 9248064777

★SC హిందూ మాల: 26 Yrs, 5'4", B.Tech., SWE, Hyd, 14 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 7207930999

★SC హిందూ మాల:32 Yrs, 5'8", B.Tech., MS, UK, SWE, UK, Well Settled వధువుకు (USA/UK) వరుడు కావలెను. 9701960229

★SC హిందూ మాదిగ: 26 Yrs, 5'3", B.Tech., IIT, MBA (IIM), Product Manager, Hyd, 20 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 9030315599

★CASTE NO BAR:25 Yrs, 5'5", B.Tech, SWE, Hyd, 15 Lakhs P/A, 20 Cr. ప్రాపర్టీ గల వధువుకు తగిన వరుడు కావలెను. 9010051444

★రెడ్డి-2nd MATCH:35 Yrs, 5'4" B.Tech., MBA, SWE, Hyd, 30 Lakhs P/A గల వధువుకి వరుడు కావలెను. 9030315599

వధువు కావలెను

★రెడ్డి: లేట్ మ్యారేజ్, 42 Yrs, 5'6", Hyd, Pvt. Job, వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ వరునికి తగిన వధువు కావలెను. ఫోన్: 9110710354.

4 లైన్ల ప్రకటనకు 500/- (+ GST అదనం)
ప్రతి అదనపు లైనుకు 125/-
9848077857

ఎమ్మెల్సీగా ఆరేండ్ల పదవీకాలం పూర్తిచేసుకున్న సందర్భంగా శేరి సుభాష్‌రెడ్డి శనివారం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఎర్రవెల్లిలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి ఆశీర్వాదం తీసుకున్నారు.

## ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలి

### రాష్ట్ర ప్రజలకు కేసీఆర్ ఉగాది శుభాకాంక్షలు

హైదరాబాద్, మార్చి 29 (నమస్తే తెలంగాణ): ప్రజల సాంస్కృతిక జీవనంలో ఆది పండుగైన ఉగాదికి ప్రత్యేక స్థానం ఉన్నదని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలకు శనివారం ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రైతన్నలు వ్యవసాయ పనులను ఈ పర్వదినాన ప్రారంభిస్తారని, వ్యవసాయనామ సంవత్సరంగా ఉగాది నిలుస్తుందని తెలిపారు. ప్రకృతితో మమేకమై, సాగు, ఉత్పత్తి సంబంధాల్లో పరస్పర సహకారం ప్రేమాభిమానాలతో పాలుపంచుకొనే సబ్బండ వర్గాలకు ఉగాది గొప్ప పర్వదినం అని అభివర్ణించారు. ఈ పండుగ వేళ చెట్లు పచ్చగా చిగురిస్తూ ప్రకృతి నూతనోత్సాహాన్ని సంతరించుకొనే ప్రకృతిమాత ప్రజల జీవితాల్లో అదే నూతనోత్సాహాన్ని నింపాలని అభిలషించారు. ఉగాది పచ్చడి మాదిరిగా జీవితంలో షడ్రుచులను ఆస్వాదిస్తూ ప్రతి సందర్భాన్ని ఎదుర్కోవడం ద్వారానే మంచి, చెడులు అర్థమై మానవ జీవితానికి పరిపూర్ణత చేకూరుతుందని అన్నారు. ఈ నూతన సంవత్సరంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతన్నలు, సబ్బండ జనుల సంక్షేమం దిశగా కార్యాచరణ చేపట్టి ప్రజల జీవితాల్లో మరింత గుణాత్మక మార్పును తీసుకురావాలని ఆకాంక్షించారు. సాగు, తాగునీరు పుష్కలంగా లభించాలని, పాడి పంటలు సమృద్ధిగా పండి ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు వెల్లివిరిసేలా దీవించాలని ప్రకృతిమాతను కేసీఆర్ ప్రార్థించారు.

## మన రాష్ట్ర అధికారికి అరుదైన గౌరవం

### మహారాష్ట్రలో పాఠ్యాంశంగా 'ఆనందం' కథల సంపుటి

హైదరాబాద్, మార్చి 29(నమస్తే తెలంగాణ) : ప్రభుత్వ రిజిస్ట్రేషన్ డిపార్టుమెంటులో అధికారిగా పనిచేస్తున్న డాక్టర్ దాసరి వెంకట రమణ రచించిన 'ఆనందం' అనే కథల సంపుటికి మహారాష్ట్రలో పాఠ్యాంశంగా చోటు దక్కింది. ఈ పుస్తకాన్ని సోలాపూర్ యూనివర్సిటీలో బీఏ డిగ్రీ ఫస్టియర్ విద్యార్థులకు పాఠ్యాంశంగా తీసుకున్నారు. ఈరచనకు 2014లో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది. దీనిని షోలాపూర్‌కు చెందిన బుధారం రేణుక 'ఆనంద' పేరున మరాఠీలోకి అనువాదం చేశారు. అందులోని 'ఆనంద' అనే మొదటి కథను సోలాపూర్ యూనివర్సిటీలో బీఏ డిగ్రీ ఫస్టియర్‌లో పాఠ్యాంశంగా తీసుకున్నారు.